# కలల ప్రాజెక్టు వద్ద... కల్వకుంట్ల సార్ పుట్టినరోజు వేడుకలు...!

**కెసిఆర్ ఆనవాళ్లు చెరపటం.. నీ వల్ల కాదు బిడ్డా...!!**

**మూరపు పాలనతో రాష్ట్రాన్ని వెనుకకు తీసుకుపోతున్న సర్కార్**

**-మాజీమంత్రి జగదీశ్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు**



దామరచర్ల, ఫిబ్రవరి 17,( ప్రజాజ్యోతి ): బిఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం ఆయన కలల ప్రాజెక్టుగా చెప్పుకునే దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద ఉన్న యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ ఎదుట మాజీ ఎమ్మెల్యే నలమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీందర్ నాయక్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. భారీ బర్త్డే కేకును కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. అసమర్థ పాలన, మూర?త్వంతో రాష్ట్రం తిరోగమనం పాలవుతుందన్నారు. ఒక్క ఏడాదికే 15 వేల కోట్ల ఆదాయం రాష్ట్రం నష్టపోయిందని అధికారులే లెక్కలు చెబుతున్నారని అన్నారు. కెసిఆర్ హయంలో రాష్ట్రం లో 24 గంటలు విద్యుత్ సరఫరా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

మంగళవారం 18 ఫిబ్రవరి 2025 www.prajajyothinews.com పేజీలు :10

# కాంగ్రెస్,బిఆర్ఎస్ లకు

# ఓట్లు అడిగే మొఖం లేదు...!

**-రాష్ట్రంలో విద్యావ్యవస్థను నాశనం చేశారు**

**-నల్లగొండలో 13 కాలేజీలు ఉంటే 10 మూతపడ్డాయి.**

**-ఎమ్మెల్సీ ప్రచార సభలో బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్**



మిర్యాలగూడ, ఫిబ్రవరి 17,( ప్రజాజ్యోతి ): అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రంలో విద్యా వ్యవస్థను నాశనం చేసిన టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు ఓటు అడిగే అర్హత లేదని అందుకే ముఖం చాటేసారని ఎద్దేవా చేశారు బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం లో భాగంగా సోమవారం మిర్యాలగూడలో పలు కాలేజీలలో ప్రచారం నిర్వహించారు. అనంతరం స్థానిక విఘ్నేశ్వర ఎస్టేట్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆ రెండు పార్టీలకు అభ్యర్థులను పెట్టే దమ్ములేదన్నారు. నిరుద్యోగసమస్య పరిష్కరించకుండా, యువతను దేశాభివృద్ధిలో బాగం చేయకుండా ముందుకు పోలేమని మోదీ తపన పడుతున్నారన్నారు. అందుకే ప్రభుత్వ స్కూల్స్ తో పారు ప్రైవేట్ స్కూల్స్ కూడా ల్యాబ్స్ ఏర్పాటుకు నిధులు అందిస్తున్నామన్నారు. ఉద్యోగులు కల్పించే కంపెనీలకు రాయితీలు ఇస్తున్నామని,. అబ్దుల్ కలాం ను అవమానించిన అమెరికా స్థాయి నుండి మోడీ ని గౌరవించిన తీరుకు దేశాన్ని తీసుకుపోవటం మనం చూస్తున్నామని ఇది మోదీ విజయమన్నారు. దేశంలో ఇప్పుడు స్కాములు, మంత్రులు జైళ్లకు పోవడం లేవన్నారు. కేంద్రం సుపరిపాలన అందిస్తుదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఇంకా కొన్ని సీట్లు బిజెపి కి ఇస్తే బాగుండు అనే భావన ప్రజల్లో బలంగా పెరిగింది కాబట్టే మహారాష్ట్ర,



# అయ్యో.. ఎంత కష్టం వచ్చిందో..!

**అటు క్యాన్సర్.. ఇటు వృద్ధాప్యం**

**ఉన్న ఎకరం అక్రమంగా పట్టా చేసుకున్న కుమారుడు**

**కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి కళాశాలలో లెక్చరర్ గా విధులు**

**ఆసుపత్రి ఖర్చులు, పోషణకు భారమైందని ఆవేదన**

**చివరి ప్రయత్నం గా కలెక్టర్ ను ఆశ్రయించిన బాధిత దంపతలు**

# జిల్లాలో 69 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యం

**నర్సరీల పెంపకాన్ని వేగవంతం చేయాలి**

**ఏ మొక్కలు ఎంత శాతం పెంచాలో ఆ మేరకు చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఏపీవోలు, ఎంసిఓలతో టెలికాన్ఫరెన్స్**



**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** రానున్న వర్షాకాలంలో మొక్కలు నాటేందుకు గాను నర్సరీల పెంపకాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం ఆమె మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఏపీవోలు, ఎంసిఓలతో వివిధ అంశాలపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నర్సరీల పెంపకాన్ని వేగవంతం చేయడంలో భాగంగా ముందుగా బ్యాగులలో మట్టి నింపడాన్నీ పూర్తిచేయాలని షెడ్ నెట్లు ఏర్పాటు చేసుకోవాలని, నర్సరీల పెంపకానికి అవసరమైన మౌలిక సదుపాయాలను సమకూర్చుకోవాలని, నీడ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా నర్సరీలలో ఏ మొక్కలు ఎంత శాతం పెంచాలో ఆ

## కోదాడ లో ఘనంగా లింగమంతుల స్వామి జాతర





**కోదాడ టౌన్ ,ఫిబ్రవరి 17 ( ప్రజా జ్యోతి):** కోదాడ పట్టణంలోని అనంతగిరి రోడ్డులో గల గుట్టపై లింగమంతుల స్వామి జాతరను కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహిస్తున్నారు. పట్టణం నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. లింగా ఓలింగ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. భక్తులు బోనాలు సమర్పించి యాటపోతులతో తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటున్నారు.

## పద్మశాలి భవనానికి ఫర్నిచర్ అందజేసిన తౌర్ర విష్ణు

**ఆత్మకూర్ ఎం ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి)** ఆత్మకూరు మండలం కేంద్రంలో నూతనంగా నిర్మించబడ్డ పద్మశాలి సంఘ భవనంలో పలు కార్యక్రమాలు కోసంవినియోగించే ఫర్నిచర్ ( టేబుల్స్ కుర్చీ ఇతర సామాగ్రి) ని సుమారు 20,000 రూపాయల విలువైన ఫర్నిచర్ ను అందించిన ప్రముఖ పారిశ్రామికవేత్త తౌర్ర విష్ణు సోమవారం రోజున వారికి అందజేయడం జరిగింది. అదేవిధంగా ఆత్మకూరు పద్మశాలి సంఘం వారు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు..

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర బ్రహ్మోత్సవాలు



**నాంపల్లి,ఫిబ్రవరి,17 (ప్రజాజ్యోతి):**మండలంలోని మెల్లవాయి గ్రామంలో అందేబండ గుట్టలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర బ్రహ్మోత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పూజారుల మంత్రోచ్చారణలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులు కట్న కానుకలు సమర్పించారు. స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం పెద్దలు, చిన్నలు రథోత్సవాన్ని తాడుతో ఆనందంగా లాగారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ లక్ష్మీనరసింహస్వామి రథోత్సవాన్ని వీక్షించారు. ఈ జాతర బ్రహ్మోత్సవాలలో నాంపల్లి మండల జెడ్పిటిసి ఏవి రెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్ మైసమ్మ నారాయణ, భాస్కర్ రెడ్డి, మండల్ కో ఆప్షన్ సభ్యులు ఎస్ కే అబ్బాస్, స్థానిక డాక్టర్ అమరావరపు చందు - విజయలక్ష్మి ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గెల్వాల్ రెడ్డి, సాలయ్య, చంటి, యాదగిరి, శ్రీను, గిరి, రాములు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## విజయదుర్గ రైస్ ఇండస్ట్రీని ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల



**నకిరేకల్ ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి)** నకిరేకల్ మండలంలోని నోముల గ్రామంలో ఏర్పాటుచేసిన విజయదుర్గ రైస్ ఇండస్ట్రీ ను సోమవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు అనంతరం మాట్లాడారు ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్, వైస్ చైర్మన్ మురారి శెట్టి ఉమా కృష్ణమూర్తి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, కౌన్సిలర్ లు గాజుల సుకన్య, పన్నాల పావని శ్రీనివాస్ రెడ్డి తదితరులు నిర్వాహకులు పాల్గొన్నారు

# తెలంగాణ జాతిపిత కేసీఆర్ జన్మదిన వేడుకలు

**కోదాడ టౌన్ ,ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):** తెలంగాణ జాతిపిత కెసిఆర్ అని రైతులు, వృద్ధులు తెలంగాణ ప్రజలు అన్నారు. కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని కోమరబండలో టిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ పుట్టినరోజు వేడుకలను స్థానిక రైతులు,వృద్ధులు, ప్రజలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వరాష్ట్రం కోసం చావు నోట్లో తల పెట్టి తెలంగాణ రాష్ట్ర తీసుకువచ్చిన ఘనత కేసిఆర్ కి దక్కిందన్నారు. సబ్బండ వర్గాలు తెలంగాణ వైపు చూసే విధంగా దేశంలోని తెలంగాణ అగ్రగామిగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ దక్కిందని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో వృద్ధులకు పింఛను ,రైతులకు రైతుబంధు సకాలంలో అందజేశారని తెలిపారు. పార్టీలకతీతంగా వృద్ధులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. భవిష్యత్తులో తెలంగాణ గడ్డపై బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగడం ఖాయమని వృద్ధులు,రైతులు,ప్రజలు అన్నారు. కార్యక్రమంలో పైడిమర్రి వెంకన్న బత్తుల మంగయ్య,వీరయ్య, రెడబోయిన పెద్ద వెంకన్న, బడిషా



మట్టయ్య, మెడ భద్రయ్య,గుడుసాబ్, బూడే, అబ్దుల్, మల్లయ్య, కేశవులు తదితరులు రైతులు, వృద్ధులు ప్రజలు పాల్గొన్నారు.

# కులగణన, ఎస్సీ వర్గీకరణలో మంత్రి ఉత్తమ్ పాత్ర కీలకం

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):** కుల గణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలను అసెంబ్లీలో ప్రవేశపెట్టి తీర్మానం చేయడం కాంగ్రెస్ మార్క్ విజయమన్నారు. దీనికి సహకరించిన కులగణన కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి కి తెలంగాణ ఉద్యమకారులు కాంగ్రెస్ నాయకులు రాయపూడి వెంకటనారాయణ అభినందనలు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ .. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కుల గణన, ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సాహసోపేతమైందని అభివర్ణించారు. కాంగ్రెస్ తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయంలో



మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పాత్ర కీలకమన్నారు. అంతేకాకుండా కృష్ణ జిల్లాలో నికర వాటా కోసం ఉత్తంకుమార్ రెడ్డి అలుపెరిగిన పోరాటం చేస్తున్నారని, తెలంగాణకు రావాల్సిన నీటి వాటా కోసం నిరంతరం కృషి చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చేస్తున్న సేవ నిజంగా అభినందనీయమన్నారు. రాష్ట్ర బాధ్యతలతో పాటు కోదాడ హుజూర్నగర్ అభివృద్ధికై కోట్ల రూపాయల నిధులను కేటాయిస్తూ రెండు నియోజకవర్గాలను అభివృద్ధి పదంలోకి తీసుకు వెళ్తున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత నిధులను కేటాయించి రెండు నియోజకవర్గాలను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలుపుతారని వారి సారథ్యంలో పనిచేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు.

# ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యంకు బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలి

**బోనస్ డబ్బులను రైతుల ఖాతాలో జమ చేయాలి**

**రెండు నెలలు గడుస్తున్నా బోనస్ డబ్బులు ఇవ్వకపోవడం దారుణం**

**రైతు సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్**

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 17 ( ప్రజా జ్యోతి):** ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసి రెండు నెలలు గడుస్తున్నా నేటి వరకు బోనస్ డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తమ్మరకు చెందిన పలువురు రైతులు రైతు సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ ఆధ్వర్యంలో ఆర్డీవో సూర్యనారాయణ ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో రైతులు పండించిన పంటకు ప్రభుత్వం బోనస్ డబ్బులు ఇస్తామని ప్రకటించడంతో తామంతా సహకార సంఘాల ద్వారా ప్రభుత్వానికి ధాన్యం విక్రయించామని నేటికీ రెండు నెలలు గడుస్తున్నా బోనస్ డబ్బులు ఇవ్వకపోవడంతో



గ్రామాల్లో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు బోనస్ డబ్బులు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామినేని సతీష్, కనగాల పూర్ణచందర్ రావు, మాతంగి ప్రసాద్, మందారపు వెంకటేశ్వర్లు, సైదులు, వెన్నబోయిన శ్రీను, దంతాల గోపి,శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నజీయర్ స్వామి చేతుల మీదుగా అవార్డు అందుకున్న కోదాడ డాన్స్ మాస్టర్ మేకల వెంకటేష్



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)**: కోదాడకు చెందిన వారాహి డ్యాన్స్ అకాడమీ డాన్స్ మాస్టర్ మేకల వెంకటేష్ సోమవారం మీడియాతో మాట్లాడారు.

హైదరాబాద్ ముచ్చింతల సమత మూర్తి స్ఫూర్తి కేంద్రంలో సమతా కుంబ్ 2025-108 దివ్యదేశాల తృతీయ బ్రహ్మోత్సవాలలో భాగంగా... ఘంటసాల పవన్ కుమార్ ఆధ్వర్యంలో 3000 మందితో మహాబృందం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమతా కుంబ్ రామానుజాచార్య 108 బ్రహ్మోత్సవాలలో భాగంగా సూర్యాపేట జిల్లా నుంచి తమ వారాహి డాన్స్ అకాడమీని గుర్తించి ఆహ్వానించారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడకు చెందిన... ప్రణవి,శ్రీ మనస్విని, మేళ్లచెరువు బాల తన్మై, వర్షిని, ఇరుగు ధన్య,హర్షిని ప్రియ,దేవర్షిని. పాల్గొని నృత్యం చేసినందుకుగాను.. శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా ఆదివారం సాయంత్రం అవార్డు అందజేసి సనాతన ధర్మాన్ని పాటిస్తూ హిందూ సాంప్రదాయాలను పాటిస్తూ నాట్యంలో మంచి ప్రతిభను కనబరిచినందుకు చిన్నారులను చిన్న జీయర్ స్వామి అభినందించారని ఈ సందర్భంగా డాన్స్ మాస్టర్ మేకల వెంకటేష్ తెలిపారు.





# జిల్లాలో 69 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యం

## నర్సరీల పెంపకాన్ని వేగవంతం చేయాలి

## ఏ మొక్కలు ఎంత శాతం పెంచాలో ఆ మేరకు చర్యలు తీసుకోవాలి


## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

## మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఏపీవోలు, ఎంసిఓలతో టెలికాన్ఫరెన్స్



**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** రానున్న వర్షాకాలంలో మొక్కలు నాటేందుకు గాను నర్సరీల పెంపకాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం ఆమె మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఏపీవోలు, ఎంసిఓలతో వివిధ అంశాలపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నర్సరీల పెంపకాన్ని వేగవంతం చేయడంలో భాగంగా ముందుగా బ్యాగులలో మట్టి నింపడాన్నీ పూర్తిచేయాలని షెడ్ నెట్లు ఏర్పాటు చేసుకోవాలని, నర్సరీల పెంపకానికి అవసరమైన మౌలిక సదుపాయాలను సమకూర్చుకోవాలని, నీడ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా నర్సరీలలో ఏ మొక్కలు ఎంత శాతం పెంచాలో ఆ మేరకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. నర్సరీల పెంపకంలో చివరిగా నిలిచిన మండలాల అధికారులతో ఆమె ప్రత్యేకంగా సమీక్షిస్తూ నర్సరీల పెంపకం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి నర్సరీల పెంపకం పై మాట్లాడుతూ ఈ సంవత్సరం జిల్లాలో 69 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితా పరిశీలనపై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ జనవరి 26 న పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన 31 గ్రామపంచాయతీల మాదిరిగానే, తక్కిన గ్రామాలలో జాబితాల పరిశీలనను ఈనెల 20 లోపు పూర్తి చేయాలని చెప్పారు. ఎంపీడీవోలు, ఎంఎస్ఓ లు ఇందిరమ్మ ఇండ్ల జాబితా పరిశీలన, గ్రౌండింగ్ , తదితర అంశాలను సీరియస్ గా తీసుకోవాలని చెప్పారు. జిల్లా స్థాయిలో తీసుకున్న నిర్ణయాన్ని కిందిస్థాయి వరకు తీసుకువెళ్లాలని తెలిపారు. జనవరి 26 న ప్రారంభించిన 31 గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శిలు, మేస్త్రీలకు ఇదివరకే వెరిఫికేషన్ గురించి తెలియజేయడం జరిగిందని, అలాగే తక్కిన గ్రామాలలో జాబితా పరిశీలన ఉండాలని అన్నారు. అర్హుల జాబితా పరిశీలనలో ఎట్టి పరిస్థితులలో తప్పు చేయవద్దని ఎంపీడీవోలు, మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. 31 గ్రామాలకు సంబంధించి మొదటి జాబితాలో ఆమోదించబడిన జాబితాను తక్షణమే కలెక్టర్ లాగిన్ కు పంపించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ లో భాగంగా ముందుగా గుడిసెలు, పూర్తిగా కొత్తగా మార్కౌట్ ఇచ్చిన వాటిని మాత్రమే తీసుకోవాలని, చెల్లింపులు దశలవారీగా ఉంటుందని తెలిపారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, ఆర్డీవోలు, ఎంపిడిఓలు మండలాల ప్రత్యేక అధికారులు, ఏపీఓ, ఎంసీఓ లు ఈ టెలికాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# ఓబీసీ సమావేశం లో పాల్గొన్న బెండ శ్రీకాంత్



**భువనగిరి,ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి)** టీపీసీసీ ఓబీసీ విభాగం విస్తృత స్థాయి సమావేశం ఓబీసీ సెల్,రాష్ట్ర చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్,అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ఏఐసీసీ ఓబీసీ చైర్మన్,అజయ్ సింగ్ యాదవ్ మరియు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ పాల్గొన్నారు ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,సారథ్యంలో కులగనన విజయవంతంగా పూర్తయిం దని బడుగు బలహీన వర్గాలు అందరూ కూడా కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా ఉండాలని మాట్లాడుతూ కష్టపడి పని చేసిన కార్యకర్తలకు నామినేటెడ్ పోస్టుల్లో మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశాలు కల్పిస్తామని అన్నారు. అదేవిధంగా 6 గ్యారంటీలు అమలు చేస్తూ ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి కోఆర్డినేటర్ బెండ శ్రీకాంత్ పాల్గొని కష్టపడి పని చేసిన వారికి పీసీసీలో. మరియు నామినేటెడ్ పోస్టుల్లో అవకాశాలు కల్పించాలని మాట్లాడడం జరిగింది. తదనంతరం అజయ్ సింగ్ యాదవ్,ని మరియు నూతి శ్రీకాంత్ గౌడ్ ని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా నాయకులు చిన్న బత్తిని లూర్దయ్య గాజుల కుమార్ రత్న రాజశేఖర్ సాయి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా బి ఆర్ ఎస్ అధినేత, తెలంగాణ జాతిపిత కెసిఆర్ జన్మదిన వేడుకలు

**నార్కట్ పల్లి,ఫిబ్రవరి 17 ( ప్రజాజ్యోతి** తెలంగాణ జాతిపిత కెసిఆర్ అని రైతులు, వృద్ధులు తెలంగాణ ప్రజలన్నారు. సోమవారం కెసిఆర్ జన్మదిన సందర్భంగా స్థానిక బస్టాండ్ ఆవరణ లో నకిరేకల్( మాజీ )శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్రం కోసం చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రం తీసుకువచ్చిన ఘనత కేసిఆర్ కే దక్కుందన్నారు. సబ్బండ వర్గాలు తెలంగాణ వైపు చూసే విధంగా దేశంలోని తెలంగాణ అగ్రగామిగా తీర్చి దిద్దిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో వృద్ధులకు పెన్షన్, రైతులకు రైతుబంధు సకాలంలో అందజేశారని తెలిపారు. జన్మదిన సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్ పిలుపుమేరకు కోటి వృక్షార్చన సందర్భంగా నార్కట్పల్లి పట్టణంలోని రాశి ఫ్యాక్టరీ క్రీడా ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, బ్రాహ్మణ వెల్లంల మాజీ సర్పంచ్ యానాల అశోక్ రెడ్డి, చిరుమర్తి యాదయ్య, బద్దం రామ్ రెడ్డి, పుల్లెంల వెంకట్, మేక వెంకట్ రెడ్డి, బైరోజు నరసింహ చారి, వాజిద్, మేకలరాజిరెడ్డి, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, అలుగుబెల్లి సత్తిరెడ్డి, బాజ హేమంత్, ముత్తయ్య, సత్తిరెడ్డి, దోసపాటి విష్ణు, కొమ్మనబోయిన పరమేష్ యాదవ్, నడింపల్లి నరేష్, ఐత రాజు రమేష్, నడింపల్లి మహేష్, మర్రి రామలింగం, పాల్గొన్నారు.



# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు





**నకిరేకల్ ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)** మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం నకిరేకల్ పట్టణంలో నీ మెయిన్ సెంటర్లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నలగాటి ప్రసన్నరాజ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం పట్టణంలోబైక్ ర్యాలీ నిర్వహించారు. వైఎన్ఆర్ కాలనీలో రాష్ట్ర నాయకులు ప్రసన్న రాజ్ మొక్కలు నాటారు. ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. తాటికలు వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని మెయిన్ సెంటర్లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లపు రెడ్డి సైదిరెడ్డి, చల్ల కృష్ణారెడ్డి, వంటపాక సుందర్, ఊట్కూరు ఏడుకొండలు, చిట్యాల రాజిరెడ్డి, మేకల రమేష్, గుండాల మల్లేష్, ముప్పిడి యాదయ్య, చెరుకు వెంకటాద్రి, మండల కృష్ణ, మాచర్ల శంకర్, మండలం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు





**హాలియా,ఫిబ్రవరి17(ప్రజా జ్యోతి) :** బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు తెలంగాణ మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు హాలియా పట్టణంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ కేక్ కట్ చేసి బీఆర్ఎస్ నాయకులకు అభిమానులకు పంచి పెట్టారు. అనంతరం జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి కార్యకర్తలతో కలిసి రక్తదానం చేశారు. బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి మొక్కను నాటారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్,పట్టణ పార్టీ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి,పిడిగం నాగయ్య, కామెళ్ల జానయ్య,సురభి రాంబాబు,నాగరాజు,సైదచారి మండల పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఛాతిపై కేసీఆర్ ను పచ్చబొట్టుగా వేసుకున్న వీరాభిమాని

**ఆత్మకూర్ ఎం ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి)** తెలంగాణ సాధకుడు తొలి ముఖ్యమంత్రివర్యులు కెసిఆర్ 71 జన్మదిన సందర్భంగా కెసిఆర్ రూపం ను గుండెలపై పచ్చబొట్టు వేసుకున్న వీరాభిమాని యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు బూడిద వెంకటేష్ గౌడ్....



# వృద్ధాశ్రమంలో దుప్పట్ల పంపిణీ



**నల్లగొండ ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి )** తెలంగాణ మలి దశ ఉద్యమకారుడు కాచం సత్యనారాయణ జన్మదినము సందర్భంగా సోమవారం బెస్ట్ సేవా సోసైటి ఆద్వర్యంలో చందనపల్లి లో గల శ్రీ సేవా చారిటేబుల్ ట్రస్ట్ వృద్ధుల ఆశ్రమం లో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు వృద్ధుల చేత కేక్ కట్ చేసి కాచం సత్యనారాయణకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవిస్తూ సమాజ సేవలో ముందుండాలని మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బెస్ట్ సేవా సొసైటీ వ్యవస్థాపకులు బుక్క ఈశ్వరయ్య మాట్లాడుతూ కాచం సత్యనారాయణ మలిదశ తెలంగాణ ఉద్యమంలో అనేకసార్లు లాఠీ దెబ్బలు తిని జైలుకు వెళ్లి తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించారని అన్నారు. ఈ సందర్భంగా బుక్కా ఈశ్వరయ్య కు ట్రస్ట్ నిర్వాహకులు రవి కృతజ్ఞతలు తెలిపారు.

తిరుమలగిరి మండల కేంద్రంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పిడిగం నాగయ్య

## ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



**తిరుమలగిరి (సాగర్), ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):** బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ తొలి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు తిరుమలగిరి మండల కేంద్రంలో సోమవారం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పిడిగం నాగయ్య కేక్ కట్ చేసి నాయకులకు, అభిమానులకు పంచి పెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక్కడే ఒంటరిగా బయలుదేరి పద్నలుగు సంవత్సరాల పోరాటం తో తెలంగాణ బానిస సంకెళ్లు తెంచినా మహానేత కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత ఎడారి భూములను, ఎడారి బ్రతుకులను పల్లెసీమలను పచ్చని బంగారంలా మార్చిన ఘనత కెసిఆర్ గారిదని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు నాగేండ్ల వెంకట్ రెడ్డి, చవ్వ నాసర్ రెడ్డి, రామావత్ బాను నాయక్, శాగం కోటిరెడ్డి, పాతనబోయిన భాస్కర్, ఇరిగి రవి, నర్సింగ్ వెంకన్న, రాచమళ్ళ ఆంజనేయులు, జూపల్లి గోపి, పాతనబోయిన వనమాలు, వల్లపు నాగరాజు, వల్లపు యల్లయ్య, దండెం శ్రీను, అనుముల వెంకటయ్య, బుయ్య సైదులు, మహేశ్వరం నాగరాజు, తురక శ్రీను, షేక్ కాశీం, మండల పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లిగుండ్ల తండాలో నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్

### నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్



**తిరుమలగి (సాగర్), ఫిబ్రవరి 17, (ప్రజాజ్యోతి):** తిరుమలగిరి సాగర్ మండలంలోని పిల్లిగుండ్ల తాండ గ్రామ మాజీ సర్పంచ్ జటావత్ శంకర్ నాయక్ కుమారుడు జగదీశ్, మంజుల వివాహ వేడుకలో నాగార్జున సాగర్ మాజీ శాసన సభ్యులు నోముల భగత్ కుమార్ పాల్గొని సోమవారం నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిడిగం నాగయ్య, నాయకులు పగడాల పెద్దిరాజు, చందర్, సైదా, చందర్, కార్తీక్, జాటావత్ రమేష్, బాను నాయక్, బాబురావు, చిందేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కలల ప్రాజెక్టు వద్ద... కల్వకుంట్ల సార్ పుట్టినరోజు వేడుకలు...!

## కెసిఆర్ ఆనవాళ్లు చెరపటం..

## నీ వల్ల కాదు బిడ్డా...!!

## మూర?పు పాలనతో రాష్ట్రాన్ని

## వెనుకకు తీసుకుపోతున్న సర్కార్

## - మాజీమంత్రి జగదీశ్ రెడ్డి ఘాటు

## వ్యాఖ్యలు



**దామరచర్ల, ఫిబ్రవరి 17,( ప్రజాజ్యోతి ):** బిఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం ఆయన కలల ప్రాజెక్టుగా చెప్పుకునే దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద ఉన్న యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ ఎదుట మాజీ ఎమ్మెల్యే నలమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీందర్ నాయక్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. భారీ బర్త్డే కేకును కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. అసమర్ధ పాలన, మూర?త్వంతో రాష్ట్రం తిరోగమనం పాలవుతుందన్నారు. ఒక్క ఏడాదికే 15 వేల కోట్ల



ఆదాయం రాష్ట్రం నష్టపోయిందని అధికారులే లెక్కలు చెబుతున్నారని అన్నారు. కెసిఆర్ హయంలో రాష్ట్రం లో 24 గంటలు విద్యుత్ సరఫరా అందిందని,కానీ ప్రస్తుతం రేవంత్ సర్కార్ ఆధ్వర్యంలో తెలంగాణలో విద్యుత్, మంచినీటి కోతలు విధిస్తున్నారని ఎద్దేవా చేశారు. కులగణన అస్తవ్యస్తంగా చేసి జనాభాను తక్కువగా చూపించి కేంద్రం నుండి రాష్ట్ర వాటాగా రావాల్సిన నిధులు రాకుండా చేసుకున్న అసమర్ధ ప్రభుత్వం కాంగ్రెస్ దే అన్నారు. దీనివలన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే ఉన్న పార్లమెంటు సీట్లు కూడా తగ్గే అవకాశం ఉందని అన్నారు. కాంగ్రెస్ మూరు?లు తెలంగాణలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తామంటూ ప్రగల్బాలు పలుకుతున్నారని బిడ్డా... ఇక్కడ కనిపించే యాదాద్రి పవర్ ప్లాంటే కెసిఆర్ ఆనవాళ్ల కు పెద్ద గుర్తింపు అన్నారు. తెలంగాణ లో ప్రతి చోట, ప్రతి తెలంగాణ బిడ్డ గుండెలు కేసీఆర్ ఉంటాడని ఆనవాళ్లు చేరపటం మీ వల్ల కాదని సవాల్ విసిరారు. ఈ విషయం మీకు గుర్తు చేసేందుకే పవర్ ప్లాంట్ వద్ద పుట్టినరోజు వేడుకలు తలపెట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, దుర్గంపూడి నారాయణరెడ్డి, చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ధనావత్ చిట్టిబాబు నాయక్, బైరం సంపత్, ఆంగోతు హాతిరాం నాయక్, కుందూరు వీర కోటిరెడ్డి, ఎండి యూసుఫ్, లావురి మేగ్యా నాయక్ , బాలాజీ నాయక్, సోము సైదిరెడ్డి, కటకం సైదులు రెడ్డి, కొనకంచి సత్యనారాయణ, రాయికింది సైదులు, బాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




# జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

## ముఖ్య అతిధులుగా హాజరైన

## మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

## మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్ రెడ్డి,గొంగిడి

## సునీత,బూడిద బిక్షమయ్య గౌడ్





**భువనగిరి,ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి)** భువనగిరి జిల్లా కేంద్రం లోని కెసిఆర్ నిర్మించిన యాదాద్రి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద భువనగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా సూర్యాపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి జగదీష్ రెడ్డి,ఆలేరు మాజీ ఎమ్మెల్యే లు గొంగిడి సునీత,బూడిద బిక్షమయ్య గౌడ్,రాష్ట్ర నాయకులు చింతల వెంకటేష్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా కేక్ కట్ చేసి కెసిఆర్ లాంగ్ లైవ్ కెసిఆర్ అంటూ నినాదాలు చేశారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కెసిఆర్ పేరిట జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో హెూమం నిర్వహించారు అనంతరం మాజీ ఎమ్మెల్యే పైళ్ల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ, 6గ్యారంటీ లపై ప్రశ్నిస్తే దాడులు చేస్తోందని. అక్రమ కేసులు బనాయించి జైల్లో వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆటలు ఎక్కువ రోజులు సాగవని అనుసరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాత తొలి ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సదా వర్ధిల్లాలని పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్య క్రమంలో పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాసరెడ్డి మాజీ గ్రంథాలయ మాజీ చైర్మన్ జడల అమరేందర్, సమన్వయ సమితి మాజీ చైర్మన్ కొలుపుల అమరేందర్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులుమాజీ కౌన్సిలర్ ఖాజా అజీమోద్దీన్, మండల అధ్యక్షులు జనగాం పాండు మైనార్టీ నాయకులు ఎండీ నయీమ్ ఎండి ఇస్మాయిల్, ఎండి అంజాద్ ఎండి అమీర్ అలీ,యువజన విభాగం భువనగిరి పట్టణ నాయకులు సయ్యద్ ఆమెర్, నాయకులు నాగారం సూరజ్ సైదులు తదితరులు పాల్గొన్నారు.



# ఇన్సూరెన్స్ చేసుకో... పంట రుణం తీసుకో

## పంట రుణాలపై బ్యాంక్ అధికారుల కొర్రీలు

**తుంగతుర్తి,ఫిబ్రవరి 17, (ప్రజా జ్యోతి)** బ్యాంకు సారు.. నాకున్నది రెండు ఎకరాల వ్యవసాయ పొలం. నాకు వచ్చేది పంట రుణం 60 వెలు ఇందులో మీరు ఇన్సూరెన్స్ కింద 6000 పైగా కట్ చేస్తే మేము ఎట్లా వ్యవసాయం చేసేది సారు అంటూ బ్యాంక్ అధికారులను రైతులు వేడుకుంటున్న సంఘటన తుంగతుర్తి మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంకులో జరుగుతుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంక్ అధికారులు పంట రుణాల కోసం వెళితే రైతులకు చుక్కలు చూపిస్తున్నారు. తప్పనిసరిగా ఇన్సూరెన్స్ పాలసీ కడితేనే పంట రుణం ఇస్తామంటూ కరాకండిగా చెబుతుండడంతో తప్పని పరిస్థితుల్లో రైతులు ఇన్సూరెన్స్ కు సంబంధించిన కాగితాలపై సంతకాలు చేస్తూ పంట రుణాన్ని తీసుకుంటున్నారు. కొందరు రైతులు తాము ఇన్సూరెన్స్ పాలసీ చేయమని కరాకండిగా చెబుతున్న వారిని బ్యాంకు అధికారులు ఉదయం నుండి సాయంత్రం వరకు బ్యాంకు లోనే ఉండేటట్లు చేసి వారిని ఇబ్బందులు పెడుతున్నారు. ఇదేమని ప్రశ్నిస్తే ఇది మా బ్యాంకు రూల్ అంటూ రేపు మీకు ఏదైనా జరిగితే గ్యారంటీ ఏంది అంటూ ఎదురు ప్రశ్నిస్తున్నారు. దీంతో రైతులు తప్పని పరిస్థితుల్లో ఇన్సూరెన్స్ పాలసీలు చేసి పంట రుణం తీసుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు కలెక్టర్ స్పందించి ఇన్సూరెన్స్ పాలసీ లేకుండా పంట రుణాలను



అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇచ్చే విధంగా కృషి చేయాలని రైతులు కోరుతున్నారు.

**ఎస్బిఐ మేనేజర్ వివరణ**

ఈ విషయంపై బ్యాంకు మేనేజర్ ను వివరణ కూరగా మా రూల్స్ మాకు ఉంటాయి అయినా మేము బలవంతంగా ఎవరిని పాలసీ చేయించడం లేదని వారి ఇష్టం తోటే పాలసీలు చేస్తున్నామని చెప్పారు.

# మండల కేంద్రంలో కెసిఆర్ 71వ జన్మదిన వేడుకలు



**అనంతగిరి పిబ్రవరి 17( ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలో కెసిఆర్ 71వ జన్మదిన వేడుకలను టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశానుసారం కెసిఆర్ జన్మదిన వేడుకలను పార్టీ సీనియర్ నాయకుడు పి వీరయ్య ఇంటి వద్ద కేక్ కట్ చెసి కెసిఆర్ కు అభినందనలు తెలిపారు. తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు,తెలంగాణ జాతిపిత,తెలంగాణ రాష్ట్ర సాధకులు,మాజీ మఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు(కెసిఆర్) పుట్టుక చరిత్రలో ఎప్పటికీ చిరస్మరణీయమన్నారు. వర్తమానమే కాదు భవిష్యత్ తరాలకు, చరిత్రకు కారకులుగా మిగులుతారని అన్నారు అదే కోవలో ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేసి రైతు బాంధవుడిగా కేసీఆర్ అనే పేరు చరిత్రలో సుస్థిర స్థానం సంపాదించారని పేర్కొన్నారు. ప్రతి పథకం ప్రతి పని, ప్రతి ఫలితంలో కేసీఆర్ కనిపిస్తారని వెల్లడించారు. మనిషి యొక్క దార్శనికత, పార్టీ యొక్క పనితనం చరిత్ర గతిని, కాల గతిని మార్చిన గొప్ప రాజనీతి గల నాయకుడని ఆలాంటి నాయకత్వంలో మనం పని చేయడం ఒక గోప్ప అదృష్టంగా బావుస్తున్న అని కొనియాడారు. పార్టీ శ్రేణులు ఎవ్వరు కూడా అదేయిర్య పడొద్దని రాబోయే కాలం లో మళ్ళీ కెసిఆర్ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాన్ని ఎక్కడికి అక్కడ ఎండగట్టాలని దానికి మనం అందరం కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు,అఫ్జల్ , మట్టపల్లి పుల్లయ్య గౌడ్,పార్టీ సీనియర్ నాయకులు పి. వీరయ్య, ఐయితనబోయిన వెంకటేశ్వర్లు,సోసైటీ డైరెక్టర్ హనుమంత రావు, బెల్లంకొండ ఏడుకొండలు, మన్నెం హరీష్, గరిడేపల్లి సైదులు,మద్ది ధనవంత్ రెడ్డి, ఎస్టి సెల్ అధ్యక్షుడు భూక్యా బోస్,ప్రచారకర్త సైదా,యాకుబ్ ,చార్లెస్, సైదులు,భానోత్ ప్రసాద్,వడిగా శ్రీరామ్,బుజ్జి శ్రీనివాస్,రామకృష్ణ, కమల్, యాకుబ్,మస్తాన్, నరేష్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# కాంగ్రెస్,బిఆర్ఎస్ లకు ఓట్లు అడిగే మొఖం లేదు...!

### - రాష్ట్రంలో విద్యావ్యవస్థను నాశనం చేశారు
### - నల్లగొండలో 13 కాలేజీలు ఉంటే 10 మూతపడ్డాయి.
### - ఎమ్మెల్సీ ప్రచార సభలో బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్





**మిర్యాలగూడ, ఫిబ్రవరి 17,( ప్రజాజ్యోతి ):** అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రంలో విద్యా వ్యవస్థను నాశనం చేసిన టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు ఓటు అడిగే అర్హత లేదని అందుకే ముఖం చాటేసారని ఎద్దేవా చేశారు బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం లో భాగంగా సోమవారం మిర్యాలగూడలో పలు కాలేజీలలో ప్రచారం నిర్వహించారు. అనంతరం స్థానిక విఘ్నేశ్వర ఎస్టేట్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆ రెండు పార్టీలకు అభ్యర్థులను పెట్టే దమ్ములేదన్నారు. నిరుద్యోగసమస్య పరిష్కరించకుండా, యువతను దేశాభివృద్ధిలో బాగం చేయకుండా ముందుకు పోలేమని మోదీ తపన పడుతున్నారన్నారు. అందుకే ప్రభుత్వ స్కూల్స్ తో పారు ప్రైవేట్ స్కూల్స్ కూడా ల్యాబ్స్ ఏర్పాటుకు నిధులు అందిస్తున్నామన్నారు. ఉద్యోగులు కల్పించే కంపెనీలకు రాయితీలు ఇస్తున్నామని,. అబ్దుల్ కలాం ను అవమానించిన అమెరికా స్థాయి నుండి మోడీ ని గౌరవించిన తీరుకు దేశాన్ని తీసుకుపోవటం మనం చూస్తున్నామని ఇది మోదీ విజయమన్నారు. దేశంలో ఇప్పుడు స్కాములు, మంత్రులు జైళ్లకు పోవడం లేవన్నారు. కేంద్రం సుపరిపాలన అందిస్తుదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఇంకా కొన్ని సీట్లు బిజెపి కి ఇస్తే బాగుండు అనే భావన ప్రజల్లో బలంగా పెరిగింది కాబట్టే మహారాష్ట్ర, హర్యానా,ఢిల్లీలో బీజేపీని గెలిపించారన్నారు. టీచర్లకు అన్నివేళలా అండగా ఉన్నది బీజేపీ అని, 317 జీఓ కి వ్యతిరేకంగా కొట్లాడింది బీజేపీ అన్నారు. నాడు 317 జీఓ వల్ల టీచర్లు ఆత్మహత్యలు చేసుకున్నా కెసిఆర్ పట్టించుకోలేదన్నారు . అధికారంలోకి రాగానే మారుస్తా అన్న రేవంత్ ఆ ఉసే ఎత్తటం లేదు అన్నారు. పదవీవిరమణ డబ్బులు రావాలంటే 10 శాతం లంచం ఇవ్వాల్సిన దుస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. దాచుకున్న ఫి ఎఫ్ డబ్బులు ఇవ్వమంటే దిక్కులేదని,ఐదు డి.ఏ లు పెండింగ్ లో ఉన్నాయని, 371 బాధలు పోలేదని,రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేవని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో విద్య నాశనం అయ్యిందని,ప్రైవేట్ కాలేజీలో ఫీజు రీఎంబర్స్మెంట్ కెసిఆర్ మూడేళ్లు, రేవంత్ ఇప్పుడు సంవత్సరన్నరగా పెండింగ్ పెట్టారన్నారు. డబ్బులు విడుదల చేయమంటే రేవంత్ సెటిల్మెంట్ కి రమ్మంటున్నారట. ఇంతకంటే నీచం ఏమన్నా ఉందా అని ప్రశ్నించారు. నల్లగొండలో 13కాలేజీలున్నాయని ప్రభుత్వ విధానాల వల్ల 10 మూతపడ్డాయని కాలేజీలు నడపలేక ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి నెలకొంది అన్నారు. అందుకేమూ కుమ్మడిగా బీజేపీకి ఓటు వేయాలని కోరారు . రాష్ట్రంలో బీజేపీ సర్కార్ వస్తేనే రాష్ట్రం అప్పులు తీరతాయని , విద్య, వైద్యం బాగుపడుతుందని ప్రజలు భావిస్తున్నారన్నారు . ఉపాధ్యాయులు అంటేనే విజ్ఞులు, తెలిసిన వాళ్ళు, డ్రైవింగ్ ఫోర్స్ కాబట్టి బిజెపి అభ్యర్థి సరోత్తం రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సైదిరెడ్డి, బేతి సుభాష్ రెడ్డి, సునీత రెడ్డి, స్థానిక నాయకులు హనుమంత రెడ్డి, ఎడ్ల రమేష్, పురుషోత్తం రెడ్డి, పాల్గొన్నారు.

## బాడీ ఫ్రీజర్ బహుకరించిన డెక్కన్ సిమెంట్




**పాలక వీడు, ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి ):** సూర్యాపేట జిల్లా, పాలకవీడు మండలం, డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్, భవానిపురం సంస్థ యాజమాన్యం వారి సౌజన్యంతో సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ యస్. నాగ మల్లేశ్వర రావ్ సోమవారం రోజున కొమటికుంట గ్రామ ప్రజల సౌకర్యార్థం సుమారు డెబ్బై వేల రూపాయల విలువ చేసే అధునాతన బాడి ఫ్రీజర్ బాక్సును కోమటికుంట గ్రామ పంచాయతీ సెక్రటరీ శ్రీమతి నాగలక్ష్మి కి అంద చేసారు. ఈ సందర్భంగా కోమటి కుంట గ్రామ ప్రజలు డెక్కన్ సిమెంట్ యజమాన్యానికి, సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ నాగమల్లేశ్వరరావు కి కృత్ఞతలు తెలిపారు.

## జాతీయస్థాయి హ్యాండ్ బాల్ ఎంపికైన ఎవిఎం విద్యార్థి



**నకిరేకల్ ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి)** జాతీయస్థాయి అంతర్ జిల్లా హ్యాండ్ బాల్ పోటీలకు పట్టణంలోని ఎ.వి.యం పాఠశాలలో 9వ, తరగతి చదువుతున్న జటావత్ కృష్ణుడు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్లు నిమ్మల శంకర్ గౌడ్ ఉపేందర్ సోమవారం తెలిపారు. ఈ నెల 17 నుండి 20 వరకు హైదరాబాద్లోని గచ్చిబౌల్ స్టేడియంలో జరిగే 2వ, జాతీయస్థాయి అంతర్ జిల్లా జూనియర్ బాలుర హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల అధినేత కందాల పాపిరెడ్డి, ప్రిన్సిపాత్ స్వప్నశ్రీకాంత్ రెడ్డి, జితేందర్ రెడ్డి అభినందించారు. వీరి ఎంపిక పట్ల ఉమ్మడి నల్లగొండ జిల్లా హ్యాండ్ బాంగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతకాయల పుల్లయ్య హర్షం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవం సురక్షితం

### - గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్ల పంపిణి
### - క్రమం తప్పకుండా ఐరన్ మాత్రలు వాడాలి
### ఎంపీడీవో బొజ్జ సందీప్ కుమార్






**చౌటుప్పల్, ఫిబ్రవరి 17 ( ప్రజా జ్యోతి )** ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం సురక్షితమని చౌటుప్పల్ ఎంపీడీఓ బొజ్జ సందీప్ కుమార్ అన్నారు. గర్భిణీల గృహ సందర్శనలో భాగంగా సోమవారం కొయ్యలగూడెం లోని గర్భిణీ స్త్రీల ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మాతా శిశు సంరక్షణ కార్డులను పరిశీలించి న్యూట్రిషన్ కిట్ లను అందజేశారు. గర్భిణీ స్త్రీలతో మాట్లాడారు టీడీ వ్యాక్సినేషన్ తీసుకున్నారా లేదా, వైద్య సిబ్బంది ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలు ఇచ్చారా లేదా అని ఆరా తిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యుల సూచనలను సలహాలను పాటించాలన్నారు. క్రమం తప్పకుండా ఐరన్ మాత్రలు వినియోగించాలని ప్రతినెల పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మారం జలంధర్ రెడ్డి, ఎంఎల్ హేచ్ పి బి. అశ్విని, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్ పిల్లే, ఆశ వర్కర్స్ స్వరూప రాణి, హెల్త్ కమ్యూనిటీ మెంబర్ పి. సాయికుమార్, కారోబార్ బిక్షం, పిల్లల మర్రి సాయి పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ గవర్నర్ పదవులకు నామినేషన్ల స్వీకరణ



**నకిరేకల్ ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి)** లయన్స్ క్లబ్ 320 ఈ నల్లగొండ ఖమ్మం ఉమ్మడి జిల్లా 2025-26 సంవత్సరం నకు జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక ప్రక్రియలో భాగంగా ఎన్నిక నిర్వహిస్తున్నట్లు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ నుంచి గవర్నర్ పదవికి పీఎంజేఎఫ్ లయన్ మదన్ మోహన్ రేపాల, ఉప గవర్నర్ 1 నిమిత్తం పిఎంజెఎఫ్ లయన్ కే. వి. ప్రసాద్ నామినేషన్ పత్రాలను ఏన్నికల అధికారి పి ఎం జె ఎఫ్ లయన్ డాక్టర్ యానాల మ్నోహన్ రెడ్డి గారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని వివిధ క్లబ్ ల్లోని నాయకులు సభ్యులు పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ నుండి అద్యక్షుడు. కడిమి హరినాథ్,కార్యదర్శి నిమ్మల పిచ్చయ్య్,కోశాధికారి మందడి శంకర్ రెడ్డి,జిల్లా జిఎల్టి కోఆర్డినేటర్ సతీష్ కుమార్, కోడే జోన్ చైర్మన్ రామకృష్ణ, చిలుకూరి జిల్లా హంగర్ రిలీఫ్ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, గట్టుపల్లి నల్గొండ మాజీ కౌన్సిలర్ మిర్యాల యాదగిరి, ముఖ్య నాయకుల పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో లయన్ క్లబ్ నకిరేకల్ అద్యక్షుడు సూర్య ప్రకాశ్ రావు, కార్యవర్గం, లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటిరియల్ అద్యక్షుడు వంటెపాక సోమేశ్, కార్యవర్గం మాజీ జోన్ చైర్మన్ శంబులింగా రెడ్డి, చిట్యాల క్లబ్ అధ్యక్షులు రవికుమార్ గౌడ్, లయన్ క్లబ్ ఆఫ్ రామన్న పేట అద్యక్షుడు, మాజీ జోన్ చైర్మన్ సిద్దప్ప, లయన్స్ క్లబ్ అఫ్ శాలిగౌరారం అద్యక్షుడు డెంకల సత్యనారాయణ, చార్టర్డ్ ప్రసిడెంట్ బుడిగె శ్రీనివాస్, ఇతర ముఖ్య నాయకుల సమక్షంలో నామినేషన్ పత్రాలను సమర్పించారు.

## భవన నిర్మాణ తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఎన్నిక



**నకిరేకల్, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)** భవన నిర్మాణ తాపీ వర్కర్స్ యూనియన్ ఎలక్షన్స్ నిర్వహించి నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా మట్టిపల్లి కృష్ణయ్య, కార్యదర్శిగా మేడిపల్లి భాస్కర్, కార్యవర్గ సభ్యులగా భూపతి శ్రీనివాస్,ఎస్కె మస్తాన్, శనిగారపు లింగయ్య, గద్దపాటి సత్యానందం, ఆకారపు శోభన్ బాబు,కోనేటి కృష్ణయ్య, టేకుల సుధాకర్, ఎస్. కె జానీ మియా, కడారి వెంకన్న లు కమిటీలో ఉన్నారు.

## గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వ ఆసుపత్రిలే శ్రీ రామ రక్షా

### ఎంపీడీవో శంకరయ్య



**అడ్డగూడూరు ఫిబ్రవరి17 (ప్రజా జ్యోతి)** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు ఆదేశాల మేరకు ఎంపిడిఓ శంకరయ్య ఆధ్వర్యంలో అమ్మ కు భరోసా కార్యక్రమం లో భాగంగా అడ్డగూడూరు మండల పరిధిలోని అజీంపేట గ్రామ పంచాయతీలో భాషబోయిన రమ్య అనే గర్భిణీ స్త్రీ ఇంటికి వెల్లి, రమ్య ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని,డెలివరీ కొరకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో చూపించుకోవా లని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వం ఆసుపత్రు లు శ్రీ రామ రక్షా అని అన్నారు. వారికున్న అనుమానాలను నివృత్తి చేసి, ప్రభుత్వ ఆసుపత్రి లో కాన్పు చేయించుకోవడా నికి వారిని ఒప్పించడం జరిగింది. తదుపరి తల్లీ బిడ్డ ఆరోగ్యం కోసం డ్రై ఫ్రూట్ లతో కూడిన న్యూట్రిషన్ కిట్ ను బహుకరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ భరత్ కుమార్,పంచాయతీ కార్యదర్శి రమేష్,పి. హెచ్. సి సూపర్వైజర్, ఏఎన్ఎం ఆశ కార్యకర్తలు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ అంటేనే తెలంగాణ

**కెసిఆర్ రామరాజ్యం కోసం ప్రజల ఎదురుచూపులు**

**కాంగ్రెస్ రాక్షస పాలన పోవాలని ప్రజలే కోరుతున్నారు**

**ఘనంగా కెసిఆర్ 71 వ జన్మదిన వేడుకలు**

**మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**







**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 17, (ప్రజాజ్యోతి) :** కెసిఆర్ అంటేనే తెలంగాణ అని ప్రపంచానికి తెలుసని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి. కెసిఆర్ లేకుంటే తెలంగాణ రాష్ట్రమే లేదన్నారు. రామరాజ్యం లాంటి కెసిఆర్ పాలన కోసం మళ్లీ ప్రజలు ఎదురుచూస్తున్నారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ రాక్షస పాలన పోవాలని ప్రజలే కోరుకుంటున్నట్లు కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెబుతున్నారని అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కేసీఆర్ 71 వ జన్మదినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం మండల కేంద్రంలో నూతన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలను మభ్యపెట్టి తప్పుడు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ గెలుపొందింది తప్ప నిజాయితీగా గెలవలేదన్నారు. 15 నెలల కాలంలోనే కాంగ్రెస్ పాలన అంటే రాక్షస పాలన అని ప్రజలకు తెలిసిందన్నారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక బిఆర్ఎస్ పార్టీని తిడుతూ పబ్బం గడుపుకుంటున్నారని ధ్వజమెత్తారు. పాలన గాలికి వదిలేసి కుర్చీ కొట్లాటలు చేసుకుంటున్నారనీ విమర్శించారు. ఇప్పటికే ప్రజలంతా విసిగి వేసారి పోయారని కెసిఆర్ పాలనను కావాలని ప్రజలు కోరుకుంటున్నట్లు కాంగ్రెస్ ఎమ్మెల్యేలే మాట్లాడుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు నర్రి నరసింహ, టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షుడు నల్పరాజు రమేష్, నాయకులు ఆందోజు శంకరాచారి, జక్కిడి యాదిరెడ్డి, సోమనబోయిన చంద్రశేఖర్ యాదవ్, మాజీ సర్పంచులు మన్నే చిత్రసేనారెడ్డి, మహిళా యాదవ రెడ్డి, జక్కర్తి పాపయ్య, కట్టెల బిక్షపతి, కరెంటు పాండురంగ నాయక్, కత్తుల సురేష్, మాజీ ఎంపీటీసీలు దోటి జంగయ్య, గడ్డం పెంటయ్య, గ్రామ శాఖల అధ్యక్షులు చిలివేరు లారీ బిక్షం, తెలంగాణ బిక్షం, రాసాల వెంకటేశం, గంగాదేవి సత్తయ్య, బోడరాజు, మల్లెపల్లి లక్ష్మారెడ్డి, రాచకొండ గిరి, ఏడ్ల సత్తయ్య, పగిళ్ల శ్రీకాంత్, గుమ్మాల శ్రీకాంత్, తరుణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గుడిబండ గ్రామానికి చెందిన 40 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరిక

**- బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సలీం కాంగ్రెస్ పార్టీలో చేరిక**

**- అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరికలు**

**- ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి**



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రజలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తూమాటి నాగిరెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని గుడిబండ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి సలీమ్ తో సహా 40 కుటుంబాలు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారి మెడలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పులి తిరుపతి బాబు ,పులి చలమయ్య, సురరపు వంశీ, పులి కేసు బాబు, పెడమర్తి బాబు, కందుకూరి ఉపేందర్, నవ్వరపు రమేష్, మందుల నరసయ్య, నూకపంగు లాజర్, పులి శ్రీను, పులి వెంకటి, ఎలమర్తి వంశీ, పులి రోశయ్య, పులి ప్రవీణ్, పులి రవీందర్, కష్టాల దిలీప్, ఎలమర్తి శ్రీను, నూకపంగ్ మహేష్, గడ్డం ఉపేందర్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, కుక్కడపు నాగరాజు, ఇర్ల నరోత్తమ రెడ్డి, చింత సత్యనారాయణ రెడ్డి, కుకడపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రి నిండా సమస్యలే

### డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పల్లె మధు కృష్ణ విమర్శ

**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 17, (ప్రజాజ్యోతి) :** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నిండా సమస్యలె ఉన్నాయని డివైఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పల్లె మధు కృష్ణ ఆరోపించారు. సోమవారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మధు కృష్ణ మాట్లాడుతూ పూర్తిస్థాయిలో మెడికల్ ఆఫీసర్ సిబ్బంది లేకపోవడం వల్ల రోగులకు సేవలు అందడం లేదన్నారు. ప్రజలకు తాగునీరు, మూత్రశాలలు, జనరేటర్ వంటి సౌకర్యాలు లేకపోవడం వల్ల రోగులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు వివరించారు. రాత్రి వేళలో కనీసం బల్బులు కూడా లేకపోవడం ఆసుపత్రి దౌర్భాగ్య స్థితిని తెలియజేస్తుందన్నారు. వెంటనే ఆసుపత్రిలో సౌకర్యాలు కల్పించి రోగులకు సరియైన సేవలు అందించాలని మధు కృష్ణ డిమాండ్ చేశారు. లేదంటే ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దోనూరు నర్సిరెడ్డి, డివైఎఫ్ఐ నాయకులు సురవి కిరణ్, తుపాకుల సాయి, మెడికల్ ఆఫీసర్ రవీనా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

## మిర్చితో హ్యాపీ బర్త్డే కేసీఆర్ అంటూ తన అభిమానాన్ని చాటుకున్న రైతు




**చింతలపాలెం ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి) :** మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు చింతలపాలెం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. చింతలపాలెం మండల కేంద్రంలో కేసీఆర్ మీద అభిమానంతో మిర్చి రైతు తన పంట పొలంలో మిరపకాయలతో హ్యాపీ బర్త్డే కేసీఆర్ అని రాసి తన అభిమానాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా కేక్ కోసి, స్వీట్లు పంచిపెట్టారు.

అనంతరం బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సాధించడంతో పాటు తెలంగాణ రూపురేఖలను మార్చేసి, రైతు సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్ మాత్రమే దక్కుతుందన్నారు. అందుకే ఇప్పటికీ రైతులు ఆయన్ను గుండెల్లో పెట్టుకుంటున్నారు అని అన్నారు. తెలంగాణకు మార్గదర్శి కేసీఆర్ అని, తెలంగాణ ఉన్నంతకాలం ఆయన చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు చిరస్థాయిగా నిలుస్తాయని కొనియాడారు. సమాజంలోని బడుగు బలహీన వర్గాలు కేసిఆర్ ప్రభుత్వం హయాం లోనే లబ్ధి పొందాయన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మధిర సత్యనారాయణ, మాజీ మండల అధ్యక్షులు మోర్తాల వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ కొత్తమద్ది వెంకటరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పోల్నేడి శ్రీనివాసరావు, వెంకట్, నాగిరెడ్డి, నాగరాజు, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రాజపేట ఎస్. బి. ఐ. బ్యాంకులో కుదువ పెట్టిన బంగారం మాయం

**రాజాపేట, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)** రాజపేట మండల కేంద్రంలోని ఎస్. బి. ఐ. మహిళా బ్యాంకులో రైతు కాకల్ల కమలాకర్ కుదువ పెట్టిన బంగారం కనిపించకపోవడంతో బ్యాంకు మేనేజర్ తో పాటు సిబ్బంది మూడు రోజులుగా ఆందోళన చెందుతూ అయోమయానికి గురవుతున్నారు. సోమవారం రాజపేట ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ ఉస్మాన్ పాష వివరాలు చెప్పారు. 11 నెలలకు క్రితం రాజపేటకు చెందిన కాకర్ల కమలాకర్ అనే రైతు నాలుగు తులాల బంగారు పుస్తెలతాడు కుదువ పెట్టి మూడు లక్షల రూపాయలు వడ్డీకు గోల్డ్ లోన్ తీసుకున్నాడు. తిరిగి అట్టి డబ్బులు వడ్డీ అసలు చెల్లించేందుకు గత శనివారం 15వ, తేదీ బ్యాంకుకు రాగా కమలాకర్ కుదువ పెట్టిన బంగారు పుస్తెలతాడు బ్యాంకు మేనేజర్ సిబ్బందికి దొరకలేదు. దీంతో సోమవారం రోజు సదరు వ్యక్తిని వచ్చి కుదువ పెట్టిన బంగారం తీసుకెళ్లాలని కోరారు. సోమవారం ఉదయం నుండి సాయంత్రం వరకు బ్యాంకు మేనేజర్ ఉస్మాన్ తో పాటు మిగతా ఉద్యోగులు కూడా కురువ పెట్టిన బంగారు పుస్తెలతాడు కోసం బ్యాంకు ను జల్లెడ పట్టారు. అయినప్పటికీ బంగారం ఆచూకీ తెలవకపోవడంతో సదరు రైతును మరో రెండు రోజుల తర్వాత రావాలని తప్పకుండా వెతికి ఇస్తామని బ్రతిమలాడారు. ఈ విషయం బయట పెట్ట వద్దని మీడియాకు మధ్యవర్తుల ద్వారా వేడుకున్నారు.

# వాడపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ముగిసిన వేలం పాటలు

## 2.44 లక్షల రాబడి



**దామరచర్ల,ఫిబ్రవరి 17,( ప్రజాజ్యోతి ):** మండలంలోని ప్రసిద్ధిగాంచిన వాడపల్లి సంఘమ క్షేత్రంలోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో వివిధ విక్రయాలకు సోమవారం వేలంపాటలు నిర్వహించారు. డివిజన్ దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో సంవత్సరం కాలపరిమితికి గాను నిర్వహించిన వేలం పాటలో కొబ్బరికాయలు అమ్ముకునేందుకు 1. 31 లక్షలతో చిట్టిపోలు సురేష్ బాబు, లడ్డు పులిహోర విక్రయాలకు గాను 83 వేలకు బొడ్డు ఆంజనేయులు, వాహనాల పార్కింగ్ ఫీజు వసూలు కోసం 30 వేలకు బసంత్ సాహు లు పాటలు దక్కించుకున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 18 వరకు హక్కుదారులు కొనసాగనున్నట్లు దేవాలయ కార్యనిర్వహణ అధికారి బి. జ్యోతి, ఆలయ కమిటీ చైర్మన్ పొదిల శ్రీనివాస్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మెంబర్లు పూజారులు భక్తులు పాల్గొన్నారు.

# తెలంగాణపై చెరగని ముద్ర బాపు కేసీఆర్ ది...!

## - మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు
## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు
## రక్తదాన శిబిరాలు, మొక్కలు నాటే కార్యక్రమాలు





**మిర్యాలగూడ, ఫిబ్రవరి 17,( ప్రజాజ్యోతి ):** తెలంగాణపై బాపు కేసీఆర్ ది చెరగని ముద్ర అని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. కెసిఆర్ జన్మదినం సందర్భంగా నియోజకవర్గంలో పట్టణ కార్యాలయంతో పాటు,పలు గ్రామాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి,మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం వేములపల్లి మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొట్లాడి సాధించిన తెలంగాణలో అభివృద్ధి సాధించిన ఘనత కేసీఆర్ ది అన్నారు. ఎన్ని తరాలు మారిన ప్రజల గుండెల్లో ఆయన స్థానం పదిలమన్నారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ




కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు తిప్పన విజయసింహారెడ్డి, చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జొన్నలగడ్డ రంగారెడ్డి, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, పాలుట్ల బాబయ్య, పేరాల కృపాకర్ రావు, జేరిపోతుల రాములు గౌడ్, కాట్రగడ్డ రాజగోపాల్ రావు, కట్ట మల్లేష్ గౌడ్ మజ్జిగపు సుధాకర్ రెడ్డి గౌరు శ్రీనివాస్, నక్క శేఖర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# కనకదుర్గ ఆలయంలో 25వ వార్షికోత్సవ వేడుకలు

## అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 17,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ పట్టణంలోని కనకదుర్గ అమ్మవారి ఆలయ 25వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు, మిర్యాలగూడ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ తిరునగర్ భార్గవ్,నాగలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 108 కలశాలతో, పంచామృతాలతో అమ్మవారికి ఘనంగా అభిషేకాలు నిర్వహిం చారు. కోరిన కోరికలు తీర్చే చల్లని తల్లి కనకదుర్గ అమ్మవారి దీవెనలతో పట్టణ ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని చైర్మన్ భార్గవ్ కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొంది, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కన్నెగుండ్ల రంగయ్య, అల్లాని రమేష్, గౌళ్ళరామ్ శేఖర్, ఏచూరి నాగేశ్వరరావు, దుర్గ భవాని శంకర్, రేపాల లక్ష్మీకాంతం, విడియాల నాగేశ్వరరావు, సుధాకర్ మట్టయ్య,గరినే రవి,రేపాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ 71 వ జన్మదిన వేడుకలు

**పాలకవీడు, ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి ):** సూర్య పేట జిల్లా పాలక వీడు మండలం లో సోమవారం రోజున తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి, తెలంగాణా ఉద్యమ నేత కె సి ఆర్ 71వ జన్మదినం సందర్భంగా బి ఆర్ యస్ శ్రేణులు మండల కేంద్రం లో మండల పార్టీ అధ్యక్షుడు కిష్ట పాటి అంజిరెడ్డి అధ్యక్షతన కేక్ కట్ చేసి కె సి ఆర్ కి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా అంజిరెడ్డి మాట్లాడుతూ.. జన నేత కె సి ఆర్ నిండు నూరేళ్లు ఆయుధారోగ్యాంగా ఉండాలని కోరుకుంటూ... 14సంవత్సరాలు తెలంగాణ ఉద్యమాన్ని నడిపి, అన్ని రాజకీయ పార్టీల ఒప్పించి తెలంగాణ సాధించి, 10 సంవత్సరాలు ముఖ్యమంత్రి గా అన్ని వర్గాల ప్రజల మనసు చురగొన్న కె సి ఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తా అని రేవంత్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉన్నదని, పరిపాలన చేతగాక, ప్రజలను అనేకయిబ్బందులకు గురిచేస్తు, సంవత్సరం కాకముందే ప్రజల లో వ్యతిరేకత చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైన పెరిపాలన పై ద్రుష్టి పెట్టి ఎన్నికల్లో ప్రజలకు చేసిన వాగ్దానాలు జరిగేలా చూడాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు, మాజీ చైర్మన్ లు,మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు, పలు గ్రామ శాఖ అధ్యక్షులు, మైనారిటీ నాయకులు, యస్ టీ సెల్ నాయకులు,బి సి సెల్ నాయకులు, యస్ సి సెల్ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొనటం జరిగినది.



## తెల్లబల్లి గ్రామంలో ఘనంగా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు



**నడిగూడెం ,ఫిబ్రవరి 17 ,ప్రజా జ్యోతి:** తెలంగాణ ఉద్యమ నేత రాష్ట్ర అవతరణ కోసం అలుపెరగని సేవకులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 71 వ జన్మదిన వేడుకలు తెల్లబల్లి గ్రామం లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తల మధ్య ఘన గా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్ పి టి సి నారాయణ రావు గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియచేశారు. తదనంతరం వారు మాట్లాడుతూతెలం గాణ రాష్ట్రం సాధించి తొలి ముఖ్యమంత్రి గా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చెప్పట్టి పే దాలపాలిట ఆశా జ్యోతి అయ్యి రాష్టాన్ని అభివృద్ధి బాటలో నడిపించిన నేత కె సి ఆర్ అని రాబోయే రోజుల్లో మల్లి తెలంగాణ రాష్టానికి ముఖ్య మంత్రి కావటం కాయమని అన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.

## 435 సర్వే నెంబర్ లో ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు తప్పవు

### త్వరలో భూములకు హద్దులు, ఫెన్సింగ్ ఏర్పాటు

### -ఇంచార్జి తహసీల్దార్ శ్రీనివాస్



**మిర్యాలగూడ , ఫిబ్రవరి 17,( ప్రజాజ్యోతి ):** అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 435 లోని వైకుంఠ దామం ప్రక్కన గల ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు తప్పవని ఇంచార్జి తహసీల్దార్ శ్రీనివాస్ హేచ్చరించారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం నుండి పత్రిక ప్రకటన విడుదల చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవిదేవులపల్లి మండల కేంద్రం లోని వైకుంఠ దామం ప్రక్కన గల 435 సర్వే నెంబర్ (మంగలి నాము గా పిలువబడే )ప్రభుత్వ భూములలో దాదాపు గా 30 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నదని అన్నారు . ఈ భూములలో 6. ఎకరాల 20 గుంటలు భూమిని ముగ్గురు కి అసైన్ దారులకు పట్టాలు మంజూరు చేశామని, మిగిలిన 23 ఎకరాల 20గుంటల భూమి రాళ్లు రప్పలతో పడావుపడి ఉన్నదని,దీన్ని అదునుగా చేసుకొని గ్రామం లోని కొంతమంది అక్రమదారులు జేసీబీ లు పెట్టి కబ్జాలు చేసి అమ్మకానికి పెడుతున్నారని తమకు ఫిర్యాదులు అందుతున్నాయని అన్నారు . ఈ భూములు కొన్న వారు, అమ్మిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకో%శీ%టామని హెచ్చరించారు. ఈభూములను ప్రభుత్వం అవసరాలకు వినియోగించుటకు ,ల్యాండ్ చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకొంటూన్నామని తెలిపారు.

## ఈనెల 20న శ్రీశ్రీ పంత్ సేవాలాల్ జయంతి వేడుకలు



**నాంపల్లి,ఫిబ్రవరి, 17(ప్రజా జ్యోతి):**శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకల సందర్బంగా నాంపల్లి మండలంలోని సేవాలాల్ ఉత్సవ నూతన కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో అధ్యక్షుడిగా మేగావత్ నంద నాయక్ నీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నెల 20న శ్రీ సేవాలాల్ జయంతి వేడుకలను నాంపల్లి మండల కేంద్రంలో శ్రీ శ్రీనివాస కల్యాణ మండపంలో జయంతిని మండలంలోని రాందాస్ తండా, జాన్ తండా, నామా నాయక్ తండా ,రాజ్య నాయక్ తండా, రేఖ్యా తండా గ్రామస్తుల సమక్షంలో నిర్వహించడం జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి నాంపల్లి తహశీల్దార్ గుగూలోత్ దేవా సింగ్,ఎస్సై మొగుళ్ళ శోభన్ బాబు ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ సందర్బంగా వారికి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామావత్ శంకర్ నాయక్ ,సాబావత్. శ్రీనివాస్ నాయక్ ,వద్యా రాజేందర్ నాయక్,రామావత్. పంతు నాయక్ ,సభావత్ వెంకన్న నాయక్ ,మేగావత్. దీప్ల నాయక్ దేపావత్,హరి ప్రసాద్ నాయక్ ,రామావత్ భాస్కర్ నాయక్, రామావత్, హరి నాయక్ ,వద్యా. రమేష్ నాయక్ ,మేగావత్ పాండు నాయక్ ,రోహిత్ చంద్ర నాయక్ ,సభావత్. తావుర్య నాయక్ ,మేగవత్. భాష నాయక్ ,సభావత్. సర్దార్ నాయక్, మేగావత్ జానూ నాయక్, దాసు నాయక్, శ్రీనివాస్ (చిన్న ) లచ్చిరాం నాయక్ మేగావత్ బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# పేదల పెన్నిధి తాండ్రకుమార్ కు ఎంసిపిఐయు నేతల నివాళులు

**మిర్యాలగూడ,ఫిబ్రవరి 17, ( ప్రజాజ్యోతి ): –** నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భూ పోరాటాల నాయకుడు తాండ్ర కుమార్ మూడవ వర్ధంతి సభ మిర్యాలగూడలో అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంసీపీఐయు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వస్కుల మట్టయ్య ఎంసిపిఐయు నల్గొండ జిల్లా కార్యదర్శి సైదమ్మ ఎంసీపిఐయు నల్గొండ జిల్లా సహాయ కార్యదర్శి కాశి మాట్లాడుతూ ఎంసిపిఐయు జెండా నాయకత్వంలో రంగారెడ్డి జిల్లాలో అమరజీవి తాండ్ర కుమార్ నాయకత్వంలో రక్తం చిందించి అనేక బస్తీలు పేదవాళ్లకు ఏర్పాటు చేయడం జరిగింది ఏ అధికారం లేకుండా ఎర్రజెండా చేత పట్టుకొని ప్రజలందరినీ సంఘటితం చేసి ఉద్యమాలు నిర్మించిన గొప్ప నాయకుడు కామ్రేడ్ తాండ్రకుమార్ ఆయన అన్నారు ప్రజా ఉద్యమాలు నిర్మించడమే ఏకైక మార్గమని ఓంకార్ ఇచ్చిన పిలుపునందుకొని పేదవాళ్లందరికీ ఇండ్ల స్థలాలు పంచిపెట్టిన ఎంసీపీఐయు నాయకుడన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన భూమి సమస్యను పరిష్కరించడానికి బదులు పేదవారి భూములను ఇళ్ల స్థలాలను కార్పొరేట్ సంపన్న వర్గాలకు ఫార్మా కంపెనీల పేరుతో లక్షలాది ఎకరాల భూమిని పాలకులు దారా దత్తం చేస్తుందన్నారు భూమి కోసం ఇంటి




స్థలం కోసం ఇండ్ల నిర్మాణం కోసం ప్రజలందరూ ప్రజా పోరాటాలకు సన్నద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో ఎంసిపిఐయు జిల్లా నాయకులు భరత్ కిరణ్ జ్యోతి కార్తీక్ సందీప్ కమలమ్మ రవి మల్లేష్ పాల్గొన్నారు

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసేంత వరకు ఎస్ఎఫ్ఐ పోరాటాలు

### - మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లేష్




**మిర్యాలగూడ,ఫిబ్రవరి 17, ( ప్రజాజ్యోతి ): –** పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీ ఇంబర్స్ర్మెంట్ సాధించేవరకు సమరశీల పోరాటాలు చేయాలని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ డి. మల్లేష్ కోరారు. సోమవారం ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ మహాసభ స్థానిక యుటిఎఫ్ భవనంలో నిర్వహించారు. సమావేశంలో మల్లేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందుకు ఎన్నికల మేనిఫెస్టోలో విద్యార్థులకు ఇస్తానన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ రాష్ట్రంలో 8,350 కోట్లు పెండింగ్లో ఉంటే పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులు ఏ విధంగా ముందుకు పోతాయో రాష్ట్ర సీఎం సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా మరో విద్యా సంవత్సరం ముగియడానికి వస్తున్న గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో నుండి బకాయిల ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ఇప్పటివరకు విడుదల చేయకుంటే భవిష్యత్తులో పరీక్షలు ముగియడానికి వస్తున్నాయి. పై చదువులకు పోవాలంటే ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ రాకుండా విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వడం కుదరదని విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో మహాసభలు ప్రారంభం అయ్యాయి. భవిష్యత్లో రాష్ట్ర మహాసభలు ఖమ్మం జిల్లాలో జరగబోతున్నాయి. ఈ మహాసభల లో దేశంలో రాష్ట్రంలో పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యావ్యత్రిక విధానాల పై సమగ్రంగా చర్చించి విద్యార్థుల హక్కుల కోసం తెలంగాణ రాష్ట్రంలో ఒక ఛాంపియన్ లాగా ఎస్ఎఫ్ఐ పోరాటం నిర్వహిస్తుందని హెచ్చరించారు . దేశంలో బిజెపి ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడం కోసం కంగనగట్టుకుందని దేశ బడ్జెట్లో విద్యారంగానికి రూ. 1,28,650 కోట్లు ఏ విధంగా సరిపోతాయో దేశ ప్రధాని సమాధానం చెప్పాలని డిమాండ్ చేయడం జరిగింది. విద్యారంగంలోకి మతోన్మాద కాషాయికరణ భావజాలంను తెప్పించడం కోసం బిజెపి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. భవిష్యత్తులో దేశవ్యాప్తంగా రాష్ట్ర వ్యాప్తంగా సమరశీల పోరాటాలు నిర్వహించడానికి విద్యార్థులందరిని ఏకం చేసి పోరాటాలను ఉధృతం చేసి విద్యార్థులు ప్రధాన హక్కుల సాధనకై ఉద్యమిస్తామన్నారు. నల్గొండ జిల్లా మహాసభలు ఫిబ్రవరి 19, 20న నిర్వహించ నున్నామన్నారు. మహాసభల్లో నల్గొండ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యారంగా సమస్యలను అధ్యయనం చేసి నల్గొండ జిల్లా విద్యారంగ సమగ్ర అభివృద్ధి కోసం భవిష్యత్ కార్యాచరణ కోసం మహాసభలు వేదిక కానున్నాయన్నారు. భవిష్యత్ లో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులందరినీ కదిలించి బలమైన పోరాటాలు నిర్వహించాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీనునాయక్, కుర్రసైదానాయక్, మూడవత్ జగన్, నాయకులు సూర్య, క్రాంతి, న్యూమాన్, ప్రసన్న, సంపత్, వీరన్న, చంటి, నాగపుష్ప, బురాన్, అఖిల్, బన్నీ, చిన్న పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్

### - మిషన్ భగీరథకు మునుగోడు నుంచే అంకురార్పణ

### - చౌటుప్పల్ లో కెసిఆర్ జన్మదిన వేడుకలు

### మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



**చౌటుప్పల్, ఫిబ్రవరి 17 ( ప్రజా జ్యోతి )** తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్ అని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ 71వ జన్మదిన వేడుకలను చౌటుప్పల్ లో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పైలాన్ పార్క్ ఆవరణంలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకున్నారు. అనంతరం చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ఆవిర్భావ అనంతరం ఉద్యమ నేత కేసీఆర్ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టగానే ఫ్లోరైడ్ రక్కసి నుంచి నల్గొండ జిల్లాకు విముక్తి కల్పించారన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత, రైతు బాంధవుడు. కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులు తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ స్థిరస్థాయిగా ఉంటాడని.. గత పది సంవత్సరాలుగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో సాధించిన కేసీఆర్ మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని.. ఆ దేవుడిని ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి ఢిల్లీ మాధవరెడ్డి, గుండెబోయిన వెంకటేష్ యాదవ్, తాడురి పరమేష్, ఉడుగు మల్లేశం గౌడ్, చిన్నం బాలరాజుకురుమ, కొత్త పర్వతాలు యాదవ్, ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, జెజె రెడ్డి, మెట్టు మహేష్ రెడ్డి, సుర్వి మల్లేష్ గౌడ్, అల్మాస్పేట కృష్ణ, చౌట కొయ్యడ, శేఖర్, హతర్ పాషా, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, వేణుగోపాల్ గౌడ్, ఎలువర్తి యాదగిరి గంగాదేవి రమేష్ బాబు, సమిరెడ్డి జనార్దన్ రెడ్డి, దొడ్డి శ్రీశైలం కురుమ, కే. చలమంద రాజు, శివగొని మహేష్ గౌడ్, మున్నా ముషీర్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా అధికారులతో కోరారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి సందర్భంగా గత రెండు వారాలుగా నిలిపివేసిన ప్రజావాణి కార్యక్రమం ఈ సోమవారం ప్రారంభం కాగా 25 మంది ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ కు సమర్పించారు. కాగా జిల్లా కలెక్టర్ అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సందర్భంగా వివిధ పథకాల కింద చేపట్టిన పనుల పురోగతిపై సమీక్షించారు. ముఖ్యంగా అమ్మ ఆదర్శ పాఠశాల కింద పనుల మంజూరి, పనుల గ్రౌండింగ్, పురోగతి, తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. అవసరం లేని చోట పనులు మంజూరైనట్లైతే వెంటనే వాటిని రద్దు చేయాలని, పనులు మొదలు పెట్టన చోట మొదలు పెట్టాలని, పనులలో పురోగతి రావాలని ఆమె సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులన్నింటిని ప్రత్యేకంగా పరిష్కరించాలని, జాప్యం చేయవద్దని అన్నారు. అలాగే ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యతను ఇవ్వాలని అన్నారు. ఎప్పటిలాగే ఈ వారం వ్యక్తిగత సమస్యలు, భూములకు సంబంధించిన విషయాలపై ఎక్కువ ఫిర్యాదులు వచ్చాయి. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, తదితరులున్నారు.

# పాఠశాలలు, హాస్టళ్లలో అత్యవసరంగా పనులకు ప్రతిపాదనలు పంపాలి

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**





**నల్గొండ, ప్రజా జ్యోతి ప్రతినిధి:** ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు గ్రామాల సందర్శన సందర్భంగా పాఠశాలలు, హాస్టళ్లలో అత్యవసరంగా పనులు చేపట్టాల్సి వస్తే ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంఎస్ఓ లు, ఎంఈఓ లు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ఎంపీడీవో లతో సమీక్ష నిర్వహించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులే కాకుండా, ఎక్కడైనా అత్యవసరమైతే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. అలాగే ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు గ్రామాల సందర్శన సందర్భంగా పాఠశాలలు, హాస్టల్లో అత్యవసర పనులు గుర్తించినట్లయితే వెంటనే ప్రతిపాదనలు పంపించాల్సిందిగా కోరారు. హాస్టళ్లు, పాఠశాలల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన భోజనం, గుణాత్మక విద్యను అందించాలని చెప్పారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని, ముఖ్యంగా విద్య, భోజనంలో విషయంలో నాణ్యతతో రాజీ పడవద్దు అని అన్నారు. పాఠశాలలు, హాస్టళ్లు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్ ఇందిరమ్మ ఇండ్ల జాబితాల పరిశీలన పై మాట్లాడారు. ఈ సమావేశానికి అదన కలెక్టర్ జె. శ్రీనివాస్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఈఈ, డీఈవో బిక్షపతి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ఎంఈవోలు, తదితరులు హాజరయ్యారు.

# మఠంపల్లిలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**మఠంపల్లి ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండల కేంద్రంలో సోమవారం మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర రావు జన్మదిన శుభాకాంక్షలు సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఇరుగు పిచ్చయ్య,పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మన్నెం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, అపర భగీరథుడు,బడుగు బలహీన వర్గం అభివృద్ధి ప్రదాత కేసీఆర్ జన్మదిన జరుపుకోవడం సంతోషకరమని,వారు తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అత్యున్నత స్థానంలో నిలబెట్టారని వ్యవసాయం,సంక్షేమం మరియు అభివృద్ధి పథకాలతో రాష్ట్రాన్ని ముందుకు నడిపించారని,వారి హయాంలో అన్ని వర్గాలకు న్యాయం జరిగి వారిని ఉన్నత స్థానంలో నిలబెట్టారని ఈ సందర్భంగా తెలిపారు. కానీ ప్రస్తుతం మన తెలంగాణలో ఏ ఒక్క సామాజిక వర్గాన్ని పట్టించుకోకుండా రైతుని, మహిళలని,విద్యార్థులని రైతు కూలీలను పేదవర్గాలని అందర్నీ విస్మరించారని అమలు గాని హామీలు ఇచ్చి గెలిచి నేడు ఒక్క హామీని కూడా నెరవేర్చక పోగా వికృత చేష్టలు,బూతు పదజాలంతో రాష్ట్రాన్ని తప్పుదొవ పట్టిస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఇస్లామత్ బాలాజీ నాయక్, డిసిసిబి డైరెక్టర్ కొమ్ము కరుణ సైదులు, మాజీ ఎంపీటీసీలు కుందూరు వెంకటరెడ్డి, భూక్య నాగు నాయక్, సైదమ్మ, మాజీ సర్పంచులు కే లక్ష్మీ నరసింహ రాజు, బేత వెంకటరెడ్డి, దాసరి విజయలక్ష్మి వెంకటరమణ, టీక్యా నాయక్, పాండు నాయక్, బేత శివారెడ్డి, భద్రంరాజు రామారావు, ఇరిగేల వెంకటరెడ్డి, యువ నాయకులు పరాశరం అయ్యప్ప, గ్రామ పార్టీ అధ్యక్షులు పిండిప్రోలు రామచంద్రయ్య, కంబాల మురళి, హరిచంద్ర నాయక్, రాముడు, కుర్రి కాశయ్య, మాజీ ఉపసర్పంచ్ చిన్నపంగు రాజీవ్, ఆరల నాగరాజు, కస్తాల మట్టయ్య, ఆరాల వీరస్వామి, బాబు నాయక్, పేరం కొండలు, గుండెపంగు సురేష్, మరియు పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# నిక్షయ్ శివర్ (టిబి) క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి డా,వి.నరేష్

**గరిడేపల్లి,ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి):** భారతదేశంలోని టిబి రోగులకు సమగ్ర సంరక్షణ మరియు మద్దతును అందించే ఒక ముఖ్యమైన చొరవ నిక్షయ్ శివర్ అని పిహెచ్సి డాక్టర్ వి. నరేష్ అన్నారు.సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిక్షయ్ శివర్ (టిబి) 5 రోజుల క్యాంపులను సద్వినియోగం చేసుకోవాన్నారు.రెండు వారాల నుంచి దగ్గు,జ్వరంతో బాధపడుతున్నవారు బరువు తగ్గిపోయినవారు 60 సంవత్సరాల పైబడిన వృద్ధులు,షుగర్ వ్యాధిగ్రస్తులు, పొగ త్రాగేవారు,అధికంగా ఆల్కహాల్ తీసుకునేవారు, గత ఐదు సంవత్సరాల కాలంలో టి. బి మందుల వాడిన వారు మరియు వారి కాంటాక్ట్స్ అందరూ ఈ క్యాంపులకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఉచితంగా తెమడ పరీక్షలు చేసి మందులను అందజేస్తామన్నారు. ఈనెల 18న గరిడేపల్లి,19న మంగాపురం,20న గారకుంట తండా,21న కాల్వపల్లి,24న తాళ్ల మల్కాపురం గ్రామపంచాయతీల నందు నిక్షయ్ శివిర్ క్యాంపులను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ఎం శారద,టి.బి నోడల్ పర్సన్ ఎన్ అంజయ్య,ల్యాబ్ టెక్నీషియన్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ముక్తపుర్లో మాజీ సీఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు



**భూదాన్ పోచంపల్లి, పిబ్రవరి 17( ప్రజాజ్యోతి)** మున్సిపాలిటీలోని ముక్తపుర్ గ్రామంలో తెలంగాణ మాజీ సీఎం కెసిఆర్ 71వ జన్మదిన వేడుకలను బిఆరెస్ వార్డ్ అధ్యక్షుడు గోదాస్ పాండు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే బాణసంచలు పేల్చి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం మాజీ సర్పంచ్ మునుకుంట్ల బాలచంద్రం గౌడ్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర సాధకులు మాజీ మఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టుక చరిత్రలో ఎప్పటికీ చిరస్మరణీయమన్నారు. వర్తమానమే కాదు భవిష్యత్ తరాలకు, చరిత్రకు కారకులుగా మిగులుతారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మునుకుంట్ల బాలచంద్రం గౌడ్ సింగిల్ విండో డైరెక్టర్ సిద్దగోని రాజమల్లేష్ గౌడ్ చెన్నకేషవ దేవస్థానం మాజీ ఛైర్మన్ నక్కల రాజిరెడ్డి బిఆరెస్ నాయకులు కొండమడుగు రోషన్ మాజీ యాదవ్ సంఘం అధ్యక్షుడు జక్కల ఐలయ్య యాదవ్ కొండమడుగు నర్సింహ రుద్ర భిక్షపతి ఇట్టామోని లక్ష్మయ్య కొండమడుగు రమేశ్వర్ దేవిగారి బాలయ్య దొరగాండ్ల బాలక్రిష్ణ యువకులు బిఆరెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముమ్మరంగా కొనసాగుతున్న ఎడ్ల పందాలు



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 17 ( ప్రజా జ్యోతి):** చిన్నగట్టు లింగమంతుల జాతర సందర్భంగా మండల పరిధిలోని నల్లబండ గూడెం గ్రామంలో రాష్ట్రస్థాయి మూడు పాల పండ్ల ఎడ్ల పందెలను పోరస్ జిఎమ్ అనిల్ బాబు, ప్రసాద్ రెడ్డి లు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ వార్డ్ కౌన్సిలర్ సామినేని నరేష్, నాయకులు సామినేని రమేష్, కనగాల రాధాకృష్ణ, మందలపు అనంత రాములు పాల్గొన్నారు. ముఖ్య అతిధులను నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమాన్ని తిలకించడానికి పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యరమాల బెంజిమాన్, ముంద్ర శివరామకృష్ణ, క్రాంతి కుమార్, నేలవెల్లి నారాయణ, మాగంటి ముత్తయ్య, శరభయ్య, రంగారావు, మేకల ప్రతాప్, శ్రీను, గోపీనాథ్, కోళ్లూరి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న ఎడ్ల పందాలు



**కోదాడ రూరల్ ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి ):** చిన్నగట్టు లింగమంతుల జాతర సందర్భంగా మండల పరిధిలోని నల్లబండ గూడెం గ్రామంలో రాష్ట్రస్థాయి మూడు పాల పండ్ల ఎడ్ల పందెలను పోరస్ జీఎమ్ అనిల్ బాబు, ప్రసాద్ రెడ్డి లు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ వార్డ్ కౌన్సిలర్ సామినేని నరేష్, నాయకులు సామినేని రమేష్, కనగాల రాధాకృష్ణ, మందలపు అనంత రాములు పాల్గొన్నారు. ముఖ్య అతిథులను నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమాన్ని తిలకించడానికి పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యరమాల బెంజిమాన్, ముంద్ర శివరామకృష్ణ, క్రాంతి కుమార్, నేలవెల్లి నారాయణ, మాగంటి ముత్తయ్య, శరభయ్య, రంగారావు, మేకల ప్రతాప్, శ్రీను, గోపీనాథ్, కోళ్లూరి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ పన్నీర్‌ను కనిపెట్టేద్దాం!



పన్నీర్ ఆరోగ్యకరం. క్యాల్షియం, విటమిన్ ఎ సమృద్ధిగా దొరికే పన్నీర్‌తో ఎముకలు దృఢపడతాయి. అయితే మార్కెట్లో మనకెన్నో రకాల పన్నీర్ అందుబాటులో ఉంటోంది. వాటిలో నకిలీ పన్నీర్ కూడా ఉంటుంది. దాన్నెలా గుర్తించాలో తెలుసుకుందాం!

అవవతీ%: కల్తీ పన్నీర్‌ను కనిపెట్టేద్దాం!

ఇటీవలి కాలంలో వంటనూనెలతో కూడా పన్నీర్‌ను తయారు చేస్తున్నారు. అనలాగ్ పన్నీర్ అనే పేరుతో దొరుకుతున్న ఈ పన్నీర్‌లో పోషకాలు తక్కువ. అసలైన పన్నీర్ మృదువుగా, చిదిమితే విరిగిపోతూ, పాల వాసనను వెలువరిస్తూ ఉంటుంది. కానీ అనలాగ్ పన్నీర్, రబ్బరులా గట్టిగా ఉంటుంది. వేడిచేసినప్పుడు పాలతో తయారైన పన్నీర్ పాల కొవ్వును విడుదల చేస్తే, అదనపు నీళ్లను విడుదల చేస్తుంది. అలాగే ఈ నకిలీ పన్నీర్‌ను పరీక్షించడం కోసం, నీళ్లలో ఉడకబెట్టి, చల్లారిన తర్వాత కొన్ని చుక్కల అయొడిన్ టింక్చర్‌ను జోడించాలి. అప్పుడు పన్నీర్ నీలం రంగులోకి మారితే, దాన్లో స్టార్చ్ ఉందనీ, నకిలీదని అర్థం. అలాగే పన్నీర్‌ను నీళ్లలో ఉడకబెట్టి, చల్లారిన తర్వాత దాని మీద కందిపప్పు పొడి లేదా సోయాబీన్ పొడి చల్లాలి. పది నిమిషాల తర్వాత అది లేత ఎరుపు రంగులోకి మారితే ఆ పన్నీర్‌లో డిటర్జెంట్ లేదా యూరియా కలిసిందని అర్థం. మన దేశంలో అనలాగ్ పన్నీర్ విక్రయం చట్టబద్ధం. అయితే లేబుల్ మీద 'నాన్ డైరీ' అని స్పష్టంగా పేర్కొనాలి. కాబట్టి పన్నీర్ కొనేటప్పుడు ఆ అక్షరాల కోసం వెతకాలి. అనలాగ్ పన్నీర్ సింథటిక్ కాబట్టి దాంతో ఇన్‌ఫ్లమేషన్ పెరుగుతుందనీ, జీర్ణకోశ సమస్యలు వేధిస్తాయనీ, ట్రాన్స్‌ఫ్యాట్స్ ఎక్కువగా ఉండే ఈ పన్నీర్‌తో గుండెజబ్బులు పెరుగుతాయనీ వైద్యులు హెచ్చరిస్తున్నారు.

## పిల్లలు బలంగా

పిల్లలు బలంగా ఎదగాలంటే బలవర్ధకమైన పోషకాహారాలను ఎంచుకుని, వాటికి భోజనంలో స్థానం కల్పించాలి. ప్రత్యేకించి పిల్లలకు తినిపించవలసిన పౌష్టికాహారం ఎలా ఉండాలంటే...

పిల్లలు బలంగా

రాగులు: క్యాల్షియం, ఇనుము పుష్కలంగా కలిగి ఉండే రాగులు ఎముకలకు బలాన్నిచ్చి, హిమోగ్లోబిన్ మోతాదును పెంచుతాయి. వీటితో జావ, దోస, లడ్లు తయారుచేసి పిల్లలకు అందించవచ్చు.

ఉసిరి: విటమిన్ సి ఎక్కువగా ఉండే ఉసిరి వ్యాధినిరోధకశక్తిని పెంచుతుంది. జీర్ణశక్తిని మెరుగు పరిచి, చర్మం, వెంట్రుకల ఆరోగ్యానికి తోడ్పడుతుంది. కాబట్టి ఉసిరి రసం, చట్నీ, మురబ్బా రూపంలో అందించవచ్చు.

నెయ్యి: ఆరోగ్యకరమైన కొవ్వుల భాండాగారమిది. జీర్ణశక్తిని పెంచి, మెదడు అభివృద్ధికి తోడ్పడుతుంది. కాబట్టి అన్నంతో, చపాతీల్లో నెయ్యి జోడిస్తూ ఉండాలి.

పసుపు: పసుపుకు యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలుంటాయి. రోగనిరోధకశక్తిని పెంచే పసుపు గాయాలను త్వరగా మాన్పుతుంది. కాబట్టి తరచూ పాలు లేదా సూప్స్‌లో పసుపు కలిపి అందిస్తూ ఉండాలి.

# నిద్రా అవస్థలో విద్యాశాఖ

### ప్రభుత్వ నిబంధనలు పాటించరు.. కలెక్టర్ ఆదేశాలు లెక్కచేయరు
### చోద్యం చూస్తున్న అధికారులు
### ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి
### లేదంటే ప్రత్యక్ష కార్యాచరణ
### మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్



**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**
నల్లగొండ జిల్లాలోని పలు ప్రైవేట్ పాఠశాలలు జిల్లా కలెక్టర్ ఆదేశాలను పట్టించుకోకుండా, ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి పాఠశాలలను నడుపుతున్న ఆ పాఠశాలలపై చర్యలు తీసుకోకుండా విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని, విద్యా వ్యవస్థ నిద్రావస్థలో ఉందని మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మల్లం మహేష్ మండిపడ్డారు. ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా, కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేస్తూ నడిపిస్తున్నారని ఎస్ఎఫ్ఐ నల్లగొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పాఠశాలలను మూసి వేశారు. ఈ సందర్భంగా మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, డివిజన్ అధ్యక్షులు ఎంఏ సైఫ్ మాట్లాడుతూ ప్రయివేటు యజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. నల్లగోండ పట్టణంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలో విద్యాశాఖ అధికారుల నిబంధనలను పాటించకుండా, జిల్లా కలెక్టర్ ఆదేశాలు పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తుంటే జిల్లా విద్యాశాఖ అధికారులు నిద్రపోతున్నారా అని ప్రశ్నించారు. విద్యార్థుల హక్కులను కాలరాస్తూ ఇష్ట సారంగా ఫీజులు తీసుకుంటూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి విద్యా వ్యవస్థకు మచ్చ చేస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొన్ని ప్రైవేటు పాఠశాలలో కనీసం ప్రభుత్వ నిబంధనలను అమలు చేయడం లేదని విద్యార్థులకు కావాల్సిన కనీస సౌకర్యాలు కల్పించకుండా వేలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ వారి రక్తాన్ని తాగుతున్న ప్రైవేట్ విద్యాసంస్థల పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని, నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ఎస్వీఆర్ పాఠశాల ను సీజ్ చేయాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనను పునరావతమైతే ఆ ప్రైవేట్ పాఠశాలల ముందు ప్రత్యక్షమైన ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు. నారాయణ, చైతన్య విద్యాసంస్థల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని ఆదివారం రోజు కూడా పాఠశాలల నిర్వహిస్తూ విద్యార్థుల హక్కులను కాలం రాస్తున్నారని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మణి ప్రసాద్, కృష్ణ వంశీ, యువరాజ్, హరీష్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యో.. ఎంత కష్టం వచ్చిందో..!

### అటు క్యాన్సర్.. ఇటు వృధ్యాప్యం
### ఉన్న ఎకరం అక్రమంగా పట్టా చేసుకున్న కుమారుడు
### కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి కళాశాలలో లెక్చరర్ గా విధులు
### ఆసుపత్రి ఖర్చులు, పోషణకు భారమైందని ఆవేదన
### చివరి ప్రయత్నం గా కలెక్టర్ ను ఆశ్రయించిన బాధిత దంపతలు



**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** తమకు తెలియకుండా అక్రమంగా పట్టాచేసుకున్న తన కుమారుడిపై చర్యలు తీసుకోవాలని క్యాన్సర్ బారిన పడిన వృద్ధ దంపతులు సోమవారం నల్లగొండ కలెక్టర్ ఇలా త్రిపాఠిని ఆశ్రయించారు. ఈమె వారి సమస్యను సానుకూలంగా విని చర్యలు తీసుకోవాలని ఆర్డీవోను ఆదేశించారు. వివరాల్లోకి వెళితే బాధితులు కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం దోనబండతండా గ్రామానికి చెందిన భూక్యా జయరాం, మత్రిలకు ఇద్దరు కుమారులు బాలాజీ, గోవింద్ ఉన్నారు. జాయరాంకు ఉన్న 5 ఎకరాల భూమిని తలా 2 ఎకరాలు చొప్పున ఇద్దరి పేరుతో పట్టా చేపించి, ఎకరం భూమి తమ పోషణకోసం ఉంచుకున్నారు. అప్పటికే వృద్ధ దంపతులు క్యాన్సర్ మహమ్మారి బారిన పడ్డారు. ఈ క్రమంలో తమ చిన్న కుమారుడు గోవింద్ మాత్రమే వారి ఆసుపత్రుల ఖర్చులు, మందులు, పోషణ బాధ్యత తీసుకున్నాడు. ఈ క్రమంలో పెద్ద కుమారుడు భూక్యా బాలాజీ, భార్య పద్మ వృద్ధ తల్లిదండ్రుల పేరుతో ఉన్న ఎకరం భూమి తన పేరుతో పోర్జరీ సంతకాలతో దొంగపట్టా చేపించుకున్నాడు. ఈ విషయం తెలిసిన చిన్నకుమారుడు కూడా వారి పోషణను పట్టించుకోవడం మానేశాడు. ఇదే విషయం బాలాజీని దిక్కున్న చోట చెప్పుకోవాలని, నల్లగొండలో అతడి ఉండే హ్యాపీహోం నివాసం దగ్గరకు వెళితే దుర్భాషలాడుతున్నాడని చెప్పారు. చేసేదేంలేక బాధపడుతున్న వృద్ధులు కలెక్టర్ ను ఆశ్రయించారు. అయితే భూక్యా బాలాజీ నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రతీక్ రెడ్డి జూనియర్ కాలేజీలో లెక్చరర్ గా విధులు నిర్వర్తిస్తున్నాడని, అందుకే నల్లగొండ కలెక్టర్ ను ఆశ్రయించినట్లు బాధితులు తెలిపారు. ఆమె తక్షణ చర్యలు తీసుకోవాలని నల్లగొండ ఆర్డీవోకు రెఫర్ చేయగా, ఆయన సూర్యాపేట ఆర్డీవోకు విషయం తెలిపి పూర్తి వివరాలు తెలుసుకుని, చర్యలు తీసుకోవాలని సూచించినట్లు బాధితులు తెలిపారు.

# కిరాణ సరుకుల సరఫరా ఆర్డర్ రద్దుచేసి తిరిగి కొత్తగా టెండర్లు వేయాలి

### జాతీయ మాలమహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** గురుకుల పాఠశాలలు, సంక్షేమ హాస్టల్ కు సంబంధించిన కిరాణ సరుకులు సరఫరా ఆర్డర్ రద్దుచేసి తిరిగి కొత్తగా టెండర్లు వేయాలని జాతీయ మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ నల్గొండ ప్రొసీడింగ్ నెం. %రూ%3 /501/2024 ప్రకారము డిపిసి చైర్మన్ నల్గొండ ఆధ్వర్యంలో విద్యాశాఖకు అమోదించబడిన టెండర్ ను ఇతర డిపార్ట్మెంట్ లకు కూడా టెండర్ పిలువకుండా చట్ట విరుద్ధంగా గురుకుల పాఠశాలలకు, సంక్షేమ వసతి గృహాలకు కిరాణం సరుకులు సరఫరా చేయడానికి హక ఏజెన్సీకి ఇచ్చిన ప్రొసీడింగ్ ను రద్దుచేసి టెండర్ ప్రతిపాదిక న సరుకులు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి నెల కోట్ల రూపాయల్లో టర్నోవర్ జరుగుతున్న సరుకుల సరఫరాను ఎలాంటి ఈఎండి లేకుండా ప్రభుత్వం పేరునూ చూపుతూ ఓ ప్రైవేటు వ్యక్తి ప్రభుత్వాన్ని, అధికారులను మోసం చేస్తూ కోట్ల రూపాయలు దండుకుంటున్నాడని ఆరోపించారు. అవసరానికి మించి సరుకులు కూడా సరఫరా చేస్తున్నారని, దీంతో సరుకులకు పురుగులు పట్టే పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న గుత్తేదారుల పై చర్యలు తీసుకుంటూ పాత ఆర్డర్ ను రద్దుచేసి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నూతనంగా టెండర్ వేసి సరుకులను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు